
**అధ్యక్షులు**
**డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారులు



# అంతా సవ్యముగా ఉండును

మన అగ్రగామ వారసత్వము గురించి నేను ఆలోచించినప్పుడు, నా మనస్సులోనికి వచ్చి, ఎక్కువగా కదిలించే వాటిలో ఒకటి, "పరిశుద్ధులారా, రండి, రండి" (కీర్తనలు, నెం. 30) కీర్తన. సాల్ట్‌లేక్ వేలీకు దీర్ఘ ప్రయాణము చేసి వారు తమ ప్రయాణమందు తరచుగా ఈ కీర్తన పాడారు.

ఈ పరిశుద్ధులతో అంతా సవ్యముగా లేదని నేను బాగా ఎరుగుదును. వారు వ్యాధి, వేడి, అలసట, చలి, భయము, ఆకలి, నొప్పి, అనుమానము, మరియు మరణము చేత కూడ బాధింపబడ్డారు.

అయితే "అంతా సవ్యముగా లేదు," అని కేకలు వేయుటకు ప్రతీ కారణము ఉన్నప్పటికిని ఈరోజు మనము మెచ్చుకొనకుండా ఉండలేని స్వభావమును వారు వృద్ధి చేసారు. వారు తమ కష్టములను దాటి నిత్య దీవెనల వైపు చూసారు. వారి పరిస్థితులందు వారు కృతజ్ఞత కలిగియున్నారు. రుజువునకు వ్యతిరేకంగా, వారు తమ ఆత్మల యొక్క పూర్ణ విశ్వాసముతో "అంతా సవ్యముగా ఉండును" అని వారు పాడారు.

మన వంతుగా అది లోతైన ప్రభావము కలిగియుండని యెడల అగ్రగాముల కొరకు మన పొగడ్త శూన్యమైనదగును. వారి త్యాగము మరియు ఒడంబడికను నేను ధ్యానించినప్పుడు నన్ను ప్రేరేపించే వారి లక్షణాలలో కొన్నిటిని నేను చెప్తాను.

**కనికరము**

సామాజిక, ఆర్థిక, లేక రాజకీయ నేపథ్యములను లక్ష్యపెట్టకుండా అగ్రగాములు ఒకరికొకరు శ్రద్ధ తీసుకొన్నారు. అది వారి అభివృద్ధిని ఆలస్యము చేసి, అసౌకర్యము కలిగించి, లేక వ్యక్తిగత త్యాగము మరియు కష్టమైనప్పుడు కూడ, వారు ఒకరికొకరు సహాయము చేసుకొన్నారు.

మన లక్ష్యముచే తరమబడి మరియు పక్షపాతముగల లోకములో, ఇతరులను శ్రద్ధ తీసుకొనుట లేక దేవుని రాజ్యమును బలపరచుటకు పైగా వ్యక్తి లేక పార్టీ ఉద్దేశ్యములు ప్రాధాన్యతను తీసుకొంటున్నాయి. నేటి సమాజములో, నిర్దిష్టమైన మార్గదర్శకమైన లక్ష్యములను చేరుకొనుట మన విలువ యొక్క పరిమాణముగా కనబడవచ్చును.

లక్ష్యములను ఏర్పరచి మరియు సాధించుట అద్భుతమైన విషయము కాగలదు. కాని ఇతరులను పట్టించుకొనకుండా ఉండుట, నిర్లక్ష్యము చేయుట, లేక గాయపరచు ఖరీదుతో లక్ష్యములను చేరుకొనుటలో విజయము కలిగినప్పుడు, ఆ విజయము యొక్క ఖరీదు కూడ ప్రశస్తమైనది.

అగ్రగాములు తమ కంపెనీలో ఉన్నవారిని శ్రద్ధ తీసుకొన్నారు, కాని వారి వెనుక వచ్చిన వారిని కూడ భావించారు, అనుసరించిన చేతి బండ్ల రైళ్ళ కొరకు పంటలను నాటారు.

వారు కుటుంబము మరియు స్నేహితుల యొక్క బలము ఎరుగుదురు. వారు ఒకరినొకరిపై ఆధారపడియున్నారు కనుక, వారు బలముగా మారారు. స్నేహితులు కుటుంబముగా మారారు.

మనల్ని మనము ఒంటరిగా ఉండాలనే శోధన నుండి తొలగిపోయి, ఒకరికొకరు సహాయపడుటకు సమీపించి మరియు ఒకరినొకరి కొరకు కనికరము మరియు ప్రేమ కలిగి ఎందుకు ఉండాలో అగ్రగాముల సేవ ఒక మంచి జ్ఞాపకము.

**పని**

"పరిశుద్ధులారా, రండి, రండి, ఏ పనులు లేదా కార్మిక భయం లేదు."

ఈ వాక్యము అలసిన ప్రయాణికులకు ప్రతిజ్ఞగా మారింది. ఈ గొప్ప ఆత్మలు ఎంత కష్టపడి పనిచేసారో ఊహించుట కష్టమైనది. వారు చేసిన అతి సులువైన విషయాలలో ఒకటి నడవటం. వారందరు ఆహారమును సమకూర్చుటకు, చేతిబండ్లను మరమత్తు చేయుటకు, జంతువులను కాచుటకు, రోగులు మరియు బలహీనులకు పరిచర్య చేయుటకు, నీటిని వెదకి సేకరించుటకు మరియు అరణ్యములోని అంశముల ఒత్తిడిచేయు అపాయములు మరియు అనేక ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకొనుటకు వారు కలిసి పనిచేసారు.

స్పష్టముగా నిర్వచించబడిన ఉద్దేశ్యములు మరియు ప్రతీఒక్కరు గ్రహించిన లక్ష్యములతో వారు ప్రతీ ఉదయము మేల్కొనేవారు: దేవునికి మరియు వారి పొరుగువారికి సహాయపడుటకు మరియు సాల్ట్‌లేక్ వేలీని చేరుటకు. ప్రతీ రోజు ఆ ఉద్దేశ్యములు మరియు లక్ష్యములు వారికి స్పష్టమైనవి; వారు చేయాల్సినవసరమైన దానిని ఎరుగుదురు మరియు ప్రతీరోజు అభివృద్ధి ముఖ్యమైనది.

మన కాలములో—మనము మిక్కిలిగా కోరుకొన్నది చాలా సులభముగా మనకు సమీపంగా ఉన్నప్పుడు—ప్రక్కకు తిరుగుట లేక ఎదురుగా ఉన్న రోడ్డు కాస్త ఎగుడుదిగుడుగా ఉన్నట్లు కనబడినా, లేక పల్లము ఏటవాలుగా పెరిగినట్లు కనబడినప్పుడు విడచిపెట్టుటకు శోధింపబడతాము. ఆ క్షణములందు, వ్యాధి, కష్టము, నొప్పి, మరియు వారు ఎంపిక చేసిన మార్గమునుండి వారిని ఆపుటకు మరణమును కూడ అనుమతించని ఆ పురుషులు, స్త్రీలు మరియు పిల్లలను ప్రతిబింబించుటకు మనల్ని ప్రేరేపించవచ్చు.

కష్టమైన విషయాలను చేయుట శరీరము, మనస్సు మరియు ఆత్మను లోతుగా చేసి, బలపరుస్తాయని అగ్రగాములు నేర్చుకున్నారు; వారి దైవిక స్వభావమును గూర్చి వారి అవగాహనను విస్తరింపచేసింది; మరియు ఇతరుల కొరకు వారి కనికరమును హెచ్చించింది. ఈ అలవాటు వారి ఆత్మలను స్థిరపరచింది, మైదానములు మరియు కొండల గుండా వారి ప్రయాణము ముగిసిన చాలా కాలము తరువాత వారికి దీవెనగా మారింది.

**ఆశావాదము**

అగ్రగాములు పాడినప్పుడు, వారు మూడవ పాఠమును పాడారు: "ఆనందముతో మీ మార్గమును ఉపయోగిస్తాము."

మన యుగము యొక్క గొప్ప హాస్యాస్పదాలలో ఒకటి మనము చాలా అధికంగా దీవించబడ్డాము మరియు అయినప్పటికిని మనము చాలా విచారముగా ఉండగలము. అభివృద్ధి యొక్క అద్భుతాలు మరియు సాంకేతిక విద్య మనల్ని అధిగమించాయి మరియు భద్రతతో, తక్షణ సంతోషము, మరియు సౌకర్యముతో మనల్ని ముంచివేస్తాయి. అయినప్పటికిని మన చుట్టూ అత్యధిక విచారమును మనము చుస్తున్నాము.

చాలా అధికంగా తృప్తి చెందిన అగ్రగాములు, బ్రతకటానికి అవసరమైనవి కూడ లేకుండా వెళ్ళారు మరియు ఆకలిగొన్నారు. అదృష్టము లేక ప్రమాదము ఫలితంగా సంతోషము రాదని వారు గ్రహించారు. ఎక్కువ నిశ్చయంగా, మన కోరికలన్నీ నిజమగుట వలన రాదు. బాహ్య పరిస్థితుల నుండి సంతోషము రాదు. అది మన చుట్టూ జరుగుచున్న దానిని లక్ష్యపెట్టకుండా—లోపలి నుండి వచ్చును.

అగ్రగాములు దానిని ఎరుగుదురు, మరియు ఆ ఆత్మతో ప్రతీ పరిస్థితిలో మరియు ప్రతీ శ్రమలో—వారి ఆత్మల యొక్క లోతైన నీళ్ళ క్రిందగా సమీపించి మరియు ఇబ్బంది పెట్టిన ఆ శ్రమలందు కూడ వారు సంతోషమును కనుగొన్నారు.

**శ్రమలు**

అగ్రగాములు సహించిన దానిని కొన్నిసార్లు మనము వెనక్కి చూసి, ఉపశమనముతో ఇలా చెప్పవచ్చు, "మంచితనము ధన్యవాదములు, నేను ఆ కాలములో జీవించలేదు." అయితే ఆ ధైర్యముగల అగ్రగాములు, నేటి

మనల్ని చూడగలిగిన యెడల, అదే చింతను తెలియజేసి ఉండరు.

కాలములు మరియు సమయములు మారినప్పటికిని, శ్రమలను ఎదుర్కొనుట మరియు దేవుని క్రింద శ్రద్ధ తీసుకొను మరియు అభివృద్ధి చెందు సమాజముగా కలిసి విజయవంతంగా జీవించు సూత్రములు మారలేదు.

అగ్రగాముల నుండి మనము దేవునియందు విశ్వాసము కలిగియుండుట మరియు నమ్మకముంచుటను నేర్చుకొనగలము. మనము ఇతరులతో కనికరము కలిగియుండుట నేర్చుకొనగలము. పనిచేయుట మరియు దృఢ దీక్ష భౌతికంగానే కాకుండా ఆత్మీయంగా కూడ దీవించగలదు. మన పరిస్థితులేవైనప్పటికిని ఆ సంతోషము లభ్యమగునని మనము నేర్చుకొనగలము.

మనము అగ్రగాములను గౌరవించి మరియు కృతజ్ఞతను చూపగల శ్రేష్ఠమైన విధానము, దేవుని ఆజ్ఞలకు విశ్వసనీయత, మన పొరుగువారి కొరకు కనికరము మరియు ప్రేమ మరియు అగ్రగాములు తమ స్వంత జీవితాలలో చాలా బాగా రుజువుచేసిన దృఢ దీక్ష, ఆశావాదము, మరియు సంతోషమును మన స్వంత జీవితాలలోనికి పొందుపరచుకొనుట ద్వారా.

మనము ఆవిధంగా చేసినప్పుడు, కాలము యొక్క దశాబ్దాల అంతటా సమీపించగలము, ఘనులైన అగ్రగాముల చేతులను మన చేతులలోనికి తీసుకొని, మరియు వారితోపాటు "అంతా సవ్యముగా ఉండును!" అని పాడినప్పుడు మన స్వంత స్వరములను చేర్చగలము.

---

**ఈ సందేశము నుండి బోధించుట**

మీరు దర్శించువారితో "పరిశుద్ధులారా, రండి, రండి" (కీర్తనలు, నెం. 30) పాడుట ద్వారా మీరు ప్రారంభించవచ్చు. కనికరము, పని, లేక ఆశావాదము యొక్క సూత్రములను అన్వయించిన మీరు లేక మీకు తెలిసిన వారి అనుభవమును మీరు పంచుకొనగలరు. ప్రేరేపించబడిన యెడల, ఆ సూత్రములను జీవించుట వలన కలుగు దీవెనలను గూర్చి మీరు సాక్ష్యమివ్వగలరు మరియు అదేవిధమైన దీవెనలు పొందగలరని మీరు దర్శించు వారికి వాగ్దానమియ్యుము.

యువత

## ఒక నివేదిక ఉంచుట

అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ అగ్రగాముల కాలములతో మన కాలమును పోల్చుచున్నారు. మీరు మైదానములు దాటాల్సి లేనప్పటికిని, మీరు ఆలోచించు దానికంటె అగ్రగాముల వలె మీరున్నారు! మీరు కనికరము, కష్టపడి పనిచేయుట, మరియు ఆశావాదమును చూపగలరు. వారు ఉంచిన నివేదికల వలన అగ్రగాములు ఈ లక్షణాలను రుజువు చేసారని మనము ఎరిగినట్లుగా, మీ దినచర్య పుస్తకము ద్వారా మీ సంతతి మిమ్మల్ని తెలుసుకొనగలరు.

మీ దినచర్య పుస్తకములో మీ గురించి కాస్త వ్రాయుటకు కొన్ని నిముషాలు తీసుకొనండి. మీరు ఆత్మీయ విషయాలను గూర్చి మీరు వ్రాయగలరు, మీ సాక్ష్యమును ఎలా సంపాదించారు లేక పరలోక తండ్రి సహాయముతో సవాళ్ళను జయించగలిగారో వంటివి. మీ అనుదిన జీవితం ఎలా ఉండేదో తెలుసుకొనుటకు (ఎదోఒక రోజు మీ దినచర్య పుస్తకము చదువు!) మీ ముని మనుమలకు కూడ మీరు సహాయపడగలరు. పాఠశాలలో ఎటువంటి ప్రాజెక్టులు మీరు చేయుచున్నారు? మీ గది ఎలా ఉన్నది? మీ కుటుంబములో మీ ప్రియమైన జ్ఞాపకము ఏది?

ప్రతీరోజు కాస్త వ్రాయటం మీరు ప్రారంభించినప్పుడు, ఆయన అగ్రగాములను నడిపించినట్లుగా, మీ అనుదిన జీవితము గుండా పరలోక తండ్రి మీకేవిధంగా సహాయపడ్డారో ఎక్కువ స్పష్టముగా చూడగలుగుట మాత్రమే కాదు, కానీ మీ స్వంత భవిష్యత్తు సంతతి కొరకు ఒక వారసత్వమును కూడ మీరు వదలగలరు.

పిల్లలు

## అగ్రగాముల మాదిరిని అనుసరించుట

పరలోక తండ్రి కొరకు అగ్రగాములు చూపిన ప్రేమ యొక్క కొన్ని విధానములను అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ పంచుకొనుచున్నారు. మీరు ప్రారంభించుటకు ఇక్కడ కొన్ని ఆలోచనలున్నాయి:

**కనికరము**

- ☐ ఒక దయగల వివరణ వ్రాయము లేక విచారముగా ఉన్న ఒకరికి ఒక విందును తయారు చేయుము.
- ☐ ఒక తరగతి సహచరుడు అతడు లేక ఆమె హోమ్‌వర్క్‌తో సహాయపడుము.

**పని**

- ☐ ఒక లక్ష్యమునుంచుము. ఈ నెల మీ లక్ష్యమును మీరు సమీపించుటకు సహాయపడుటకు ఏదైనా చేయుము.
- ☐ రాత్రి భోజనము తయారు చేయుటకు మీ తల్లిదండ్రులకు సహాయపడుము.

**ఆశావాదము**

- ☐ మీ జీవితములో 10 సంతోషకరమైన విషయాల జాబితాను చేయుము.
- ☐ మీరు చూచు ప్రతీఒక్కరివైపు చిరునవ్వు నవ్వుము.

© 2015 by Intellectual Reserve, Inc. 2015 అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశమునందు ముద్రించబడినది.
ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, July* యొక్క అనువాదము. Telugu. 12587 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క లక్షణాలు: క్షమించుట మరియు కనికరము కలిగియుండుట

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకుము. రక్షకుని యొక్క జీవితమును మరియు పాత్రలను గ్రహించుట ఆయన యందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయు వారిని దీవించును? అదనపు సమాచారము కొరకు, చూడుము reliefsociety.lds.org.*

*రక్షకుని యొక్క మిషను దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల పరంపరల యొక్క భాగమిది.*

మనల్ని యేసు క్రీస్తు క్షమించారు మరియు మనతో కనికరము కలిగియున్నారనే జ్ఞానము ఇతరులను క్షమించుటకు మరియు కనికరము చూపుటకు మనకు సహాయపడగలదు. “యేసు క్రీస్తు మన మార్గదర్శి,” అని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ అన్నారు. “ఆయన జీవితము ప్రేమ యొక్క వారసత్వము. ఆయన స్వస్థపరచిన రోగులు; ఆయన పైకెత్తిన కృంగినవారు; ఆయన రక్షించిన పాపులు. చివరకు కోపగించిన దుండగులు ఆయన ప్రాణమును తీసివేసారు. అయినప్పటికిని గొల్గతా కొండ నుండి మాటలు మార్మ్రోగుచున్నవి: ‘తండ్రీ, వీరిని క్షమించుము; వారేమి చేయుచున్నారో వారెరుగరు‘—మర్త్యత్వములో కనికరము మరియు ప్రేమ యొక్క గెలిచిన భావన.”[1]

మనము ఇతరుల తప్పిదములను క్షమించిన యెడల, మన పరలోక తండ్రి కూడ మనల్ని క్షమిస్తారు. “కాబట్టి మీ తండ్రి కనికరము గలవాడై యున్నట్లు మీరును కనికరము గలవారైయుండుడి” (లూకా 6:36). “మన పాపముల కొరకు క్షమాపణ షరతులతో వచ్చును,” ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ అన్నారు. “మనము పశ్చాత్తాపపడాలి . . . మనమందరము కాదా, ఒకసారి లేక మరొకసారి, వినయముగా కనికరపు కుర్చీని సమీపించి మరియు కృప కొరకు వేడుకొనలేదా? మనము చేసిన తప్పిదముల కొరకు క్షమించబడుటకు — కనికరము కొరకు మన ఆత్మల యొక్క పూర్ణ శక్తితో మనము కోరుకొనలేదా? . . . మీ హృదయమును మార్చుటకు మరియు స్వస్థపరచుటకు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃమును అనుమతించుము. ఒకరినొకరు ప్రేమించుకొనుము. ఒకరినొకరు క్షమించుకొనుము.”[2]

### అదనపు లేఖనాలు

మత్తయి 6:14–15; లూకా 6:36; ఆల్మా 34:14–16

### లేఖనములనుండి

“మనము క్షమించబడినట్లుగా మనము క్షమించాలి,” పన్నెండు మంది అపొస్తులుల కోరము ఎల్డర్ జెఫ్రి ఆర్. హాలండ్ అన్నారు.[3] తప్పిపోయిన కుమారుని వృత్తాంతము రెండు వైపుల క్షమాపణను మనకు చూపును: ఒక కుమారుడు క్షమించబడ్డాడు మరియు మరొక కుమారుడు క్షమించుటకు ప్రయాసపడ్డాడు.

చిన్న కుమారుడు తన ఆస్తిని తీసుకొని, దానిని త్వరగా ఖర్చు చేసాడు, మరియు కరవు వచ్చినప్పుడు, అతడు పందులకు ఆహారమిస్తూ పనిచేసాడు. “బుద్ధి వచ్చినప్పుడు” అతడు ఇంటికి తిరిగి వచ్చి, తన తండ్రితో అతని కుమారునిగా ఉండుటకు యోగ్యుడు కాదని చెప్పాడని లేఖనాలు చెప్పును. కాని అతడి తండ్రి అతడిని క్షమించాడు మరియు విందు కొరకు బలిసిన దూడను చంపించాడు. పొలములో పని నుండి పెద్ద కుమారుడు తిరిగి వచ్చాడు మరియు కోపపడ్డాడు. తాను అనేక సంవత్సరాలుగా తన తండ్రికి సేవ చేస్తున్నాడని, ఎన్నడూ ఆజ్ఞలను అతిక్రమించలేదని, అయినప్పటికిని “నేను సంతోషపడునట్లు నీవు నాకెన్నడును ఒక మేకపిల్లనైన ఇయ్యలేదు.” తండ్రి జవాబిచ్చాడు, “కుమారుడా, నీవెల్లప్పుడు నాతోకూడ ఉన్నావు; నావన్నియు నీవి; మనము సంతోషపడి ఆనందించుట యుక్తమే; ఈ నీ తమ్ముడు చనిపోయి తిరిగి బ్రదికెను, తప్పిపోయి దొరకెను” (లూకా 15:11–32 చూడుము).

### వివరణలు

1. Thomas S. Monson, “Love, the Essence of the Gospel,” *Liahona*, May 2014, 91.
2. Dieter F. Uchtdorf, “The Merciful Obtain Mercy,” *Liahona*, May 2012, 70, 75, 77; emphasis in original.
3. Jeffrey R. Holland, “The Peaceable Things of the Kingdom,” *Ensign*, Nov. 1996, 83.

## దీనిని ఆలోచించుము

క్షమించే వారిని క్షమాపణ ఏవిధంగా ప్రయోజనము కలిగించును?

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15.
Translation of *Visiting Teaching Message, July 2015* యొక్క అనువాదము. 12587 421